W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

24-6-2025





## చివరి దశకు గ్రీన్ ఫీల్డ్

- ఆగస్టు లో ప్రారంభం
- హైదరాబాద్-విశాఖ మధ్య ప్రయాణం ఇక సులువు
- 13 గంటల ప్రయాణం ఇక 8గంటలే
- రూ.4,609 కోట్లతో ఖమ్మం-దేవరపల్లి హైవే

04

02



## నవ వధువు బలి

ఏడడుగులు నడిచి కొత్త జీవితాన్ని ప్రారంభించిన పూజితకు, కేవలం నెలరోజుల వ్యవధిలోనే ఆ కలల ప్రపంచం నరకంగా మా రింది. అను మానంతో ఎదురైన భర్త వేధింపులు ఆమెను ఆత్మహత్యకు దారి తీసిన విషాదాంతం కలచి వేస్తోంది.



03

## ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే భూమిపూజ

ఇల్లందు నియోజకవర్గంలోని పలు గ్రామాలలో పేదల కలల ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టుతూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు ఇంటి స్థలాలపై భూమిపూజ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. బొజ్జాయిగూడెం, సుదిమళ్ళ, బాలాజీ నగర్, సుభాష్‌నగర్, రాఘ బోయినగూడెం వంటి గ్రామాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాలకు స్థానిక శాసన సభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేశారు.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్



అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కారించుకొని నగరంలోని రిక్కబజార్ విద్యార్థులకు నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ముఖ్యతిదిగా పాల్గొని స్కూల్ అవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సరదా కోసం మొదలైన అలవాటు.. మత్తులోకి నెడుతోందని, గతంలో సిగరెట్, మద్యంతో సరిపెట్టుకునే యువత.. ఇప్పుడు నిషా కోసం గంజాయి, మాదకద్రవ్యాల బారినపడి మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు.



05

# నవ వధువు బలి



## ఏడడుగుల ప్రయాణం.. ఉరితాడిలో ముగిసిన కథ

## పెళ్లైన నెలకే ప్రాణం తీసిన అనుమానం

**ఏడడుగులు నడిచి కొత్త జీవితాన్ని ప్రారంభించిన పూజితకు, కేవలం నెలరోజుల వ్యవధిలోనే ఆ కలల ప్రపంచం నరకంగా మారింది. అనుమానంతో ఎదురైన భర్త వేధింపులు ఆమెను ఆత్మహత్యకు దారి తీసిన విషాదాంతం కలచివేస్తోంది. నవ వధువు మరణించిందన్న వార్త.. తల్లిదండ్రుల రోదనలు అందరి హృదయాలను పిండేస్తున్నాయి. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం సాలె బంజర గ్రామానికి చెందిన మాలోతు శ్రీనివాస్, నాగమణి దంపతులకు పూజిత ఒక్కతే సంతానం. ముద్దులతో పెంచిన ఆడపిల్ల పెళ్లి అయిన తర్వాత కూడా తమ కళ్లముందే ఉండాలన్న తల్లిదండ్రుల కోరిక మేరకు అదే గ్రామానికి చెందిన జాటోతు శ్రీనివాస్‌తో ఏప్రిల్ 16న ఘనంగా వివాహం జరిపించారు. శ్రీనివాస్ హైదరాబాద్‌లోని కేపీహెచ్బీ కాలనీలో ఉన్న ఓ ప్రైవేట్ నగల దుకాణంలో సేల్స్‌మన్‌గా పనిచేస్తున్నాడు. పెళ్లి అనంతరం టెంపుల్ బస్టాప్ వద్ద వసతి ఏర్పాటు చేసుకొని కొత్త జీవితం ప్రారంభించారు.**

**కొణిజర్ల మహా**

### చిన్న విషయం విషాదానికి దారి

వివాహానికి ముందు, పూజిత తన సన్నిహిత బంధువులతో గ్రామంలో ఉన్నపుడు కూల్డ్రింక్ తాగిన సందర్భాన్ని, అల్లుడు వీడియో తీసి, ఆ తరువాత వాట్సప్‌లో పూజితకు పంపారు. దీనిని ఆమె భర్త శ్రీనివాస్ తక్కువగా తీసు కోలేదు. "వారితో ఎం దుకు క్లోజ్‌గా ఉండావు?" అనే అనుమానంతో కూల్డ్రింక్ తాగడాన్ని పెద్ద విషయంగా మార్చి వేధింపులకు దిగాడు. పూజిత ఎంతగా సమాధానం చెప్పినా, వివరణ ఇచ్చినా ఆయన తీరు మారలేదని కుటుంబ సభ్యులు వాపోతున్నారు.

### 3 నిమిషాల నిర్లక్ష్యమే శాశ్వత వేదనగా మారింది

శనివారం రాత్రి భర్త ఉద్యోగం ముగించుకొని ఇంటికి చేరేసరికి, పూజిత ఉరికి వేలాడుతున్న దృశ్యం కనిపించింది. వెంటనే దింపి పోలీసులు, కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చాడు. క్షణాల్లో చేరుకున్న తల్లిదండ్రులు, బంధువులు ఆమె మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరయ్యారు. ఒక్కగానొక్క కూతురిని కోల్పోయిన బాధలో తల్లిదండ్రులు గుండెలు బాదుకుంటూ విలపించారు. పూజిత నానమ్మ రోదనలు చూస్తూ అక్కడే ఉన్నవారు కన్నీటి పర్యంతమయ్యారు.

### ఆరుగురిపై కేసు నమోదు

ఈ విషాద ఘటనపై పూజిత కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేపీహెచ్బీ పోలీసులు శ్రీనివాస్‌తో పాటు అతడి కుటుంబసభ్యులు ఆరుగురిపై కేసు నమోదు చేశారు. వేధింపులకు కారణమైన వీడియో, వాగ్వాదాల వ్యవహారం తదితర విషయాలను దృష్టిలో ఉంచుకుని పోలీసులు విచారణ ప్రారంభించారు.

## టియూసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రామయ్య



**ఖమ్మం సిటీ, మహా:** నిజామాబాదులో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు జరిగాయి. 21 నాడు బహిరంగ సభ కార్మిక ప్రదర్శన జరిగింది. 22వ తేదీన ప్రతినిధుల సభ జరిగింది.లిఈ మహాసభలలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జి రామయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.కే శ్రీనివాస్, సి వై పుల్లయ్య, శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా జి రామయ్య మాట్లాడుతూ మహాసభ కార్మిక సమస్యలపై భవిష్యత్తు పోరాటాలపై సుదీర్ఘంగా చర్చ జరిగిందన్నారు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పైకార్మిక వర్గం మరింతగా పోరాడాలని ఐక్య ఉద్యమాలు నిర్మించాలని బలమైన కార్మిక పోరాటాలతోనే మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేయగలుగుతామని వారు పిలుపునిచ్చారు. మోడీ ప్రవేశపెట్టిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని వారుడిమాండ్ చేశారు. ఇరాన్ పై అమెరికా అండతో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న నరమేధాన్ని వెంటనే నిలిపివేయాలని మహాసభ డిమాండ్ చేసింది వారన్నారు. కగార్ పేరుతో ఆదివాసీ గిరిజనులపై కొనసాగిస్తున్న నర మేదాన్ని నిలిపివేయాలని మహాసభ డిమాండ్ చేసింది. జూలై 9 న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. హమాలీలకు ఆటో మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికులకు 26 వేల రూపాయలు కనీస వేతనం అమలు చేయాలని, ఆశ అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు, సింగరేణి, ఆర్టీసీ రంగాలను ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని ఎల్ఐసి రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరకు ఇళ్ల స్థలాలు ఇల్లు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

**ఖమ్మం, మహా:** ప్రజావాణి అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఖమ్మం పట్టణం పంపింగ్ వెల్ రోడ్డు గ్రీన్ మార్కెట్ ప్రాంతానికి చెందిన కొప్పు ప్రభావతి, కొప్పు పద్మావతి, కొప్పు సంపత్ కుమార్ లు 30వ డివిజన్ సర్వే నెంబర్ 135, 136 లో తమ ముగ్గురికి 4716 చదరపు గజాల స్థలం ఉందని, ఇందులో 616 గజాలు నగర పాలక సంస్థ ఆక్రమించి పార్క్ కట్టారని, తమ భూములు తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ఖమ్మంకు రాస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చింతకాని గ్రామానికి చెందిన పి. జగన్నాథం తాను నిరుపేద దివ్యాం గుడినని, తనకు సదరం సర్టిఫికెట్ మంజూ రు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ



పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలి పారు. ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామానికి చెందిన సి.హెచ్. రామారావు సర్వే నెంబర్ 220 నందు 2 ఎకరాల 27 గుంటల వ్యవసాయ భూమి ఉందని, దీనిని కాలువ అలైన్మెంట్ కోసం సేకరణ చేశారని, మారిన అలైన్మెంట్ ప్రకారం ఒక ఎకరం 20 గుంటలు మాత్రమే స్వీకరించారని, సేకరించిన భూమిలో ఒక ఎకరం 7 గుంటల భూమి మిగిలిందని, దీనిని తిరిగి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ పరిశీలించి నివేదికను 7 రోజులలో అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కొణిజర్ల మండలం బొట్లకుంట గ్రామానికి చెందిన గుర్రం అమృతమ్మ తన భర్తకు అంగవైకల్యం ఉందని, తాము చాలా పేదరికంలో ఉన్నామని, తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

03

FOLLOW: @ANNTELUGU

24-6-2025

WWW. EPAPER.MAHAADAILY.COM

భద్రాద్రి కొత్తగూడెం

మహా పత్రిక

ANN తెలుగు

# ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే భూమిపూజ

## పేదల కలలు సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**వర్షాన్ని లెక్కచేయని ఎమ్మెల్యే కోరం** | **ప్రజల నమ్మకంతో ముందుకు సాగుతున్న ప్రజా ప్రభుత్వం** | **ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**



**ఇల్లందు,మహా:** ఇల్లందు నియోజకవర్గంలోని పలు గ్రామాలలో పేదల కలల ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టుతూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు ఇంటి స్థలాలపై భూమిపూజ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. బొజ్జాయిగూడెం, సుదిమళ్ళ, బాలాజీ నగర్, సుభాష్‌నగర్, రాఘబోయినగూడెం వంటి గ్రామాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాలకు స్థానిక శాసన సభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమాలు భారీ వర్షం మధ్య జరుగుతున్నా, ఎమ్మెల్యే వెంట వందలాది మంది కార్యకర్తలు, గ్రామస్తులు అడుగడుగునా తోడుగా నిలిచారు. పేదల ఇంటి కల సాకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ప్రయత్నానికి ఇది స్పష్టమైన నిదర్శనంగా నిలిచింది. గ్రామ ప్రజలు హర్షాతిరేకాలతో సభలకు హాజరై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు, వృద్ధులు, యువత %–% గ్రామాల్లోని ప్రతిఒక్కరిలోనూ కొత్త ఆశలు చిగురించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ పేదల సంక్షేమం కోసం తీసుకుంటున్న నిర్ణయాలు ఎంతో ఉద్దేశపూరితమై ఉన్నాయని వివరించారు. పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని, ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు కల్పించడానికి తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఈ పథకం కేవలం ఒక ఇంటి నిర్మాణం మాత్రమే కాదు, ఇది పేదవాడి ఆత్మగౌరవానికి నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పథకాల అమలుతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక శ్రద్ధ చూపుతుందనీ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు పార్టీకి పూర్తి మద్దతు తెలపాలని కోరారు. అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరు ప్రజా ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వాలని, గ్రామస్థాయిలో కాంగ్రెస్ విజయమే సుస్థిర అభివృద్ధికి బీజం వేస్తుందని నిశ్చయంగా చెప్పారు. ఈ భూమిపూజ కార్యక్రమాలలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు , ఇల్లందు మాజీ ఎంపిపి చీమల నాగరత్నం, వైస్ ఎంపిపి మండల రాము, నాయకులు మోకాళ్ల వెంకటమ్మ, పులి సైదులు, కాకాటి భార్గవ్, పూనెం సురేందర్, శివ, తాటి భిక్షం, మెట్ల కృష్ణ, ప్రసన్న కుమార్ యాదవ్, ధనుంజయ్, అరెం కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, మాజీ సర్పంచులు కల్తి పద్మ, పాయం స్వాతి, చీమల వెంకటేశ్వర్లు, కునుసోత్ రాము, చెన్నూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటరీ స్థాయీ సమావేశంలో ఎంపీ



**ఖమ్మం, మహా:** పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం కర్ణాటకలోని కూర్గ్ (కొడుగు)లో మూడవ రోజు సమావేశమయ్యింది.స్థాయీ సంఘం అధ్యయన యాత్ర కర్ణాటకలో నాలుగు రోజులుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే.సంఘం ఛైర్మన్ సునీల్ తర్కరే అధ్యక్షతన సభ్యులు వివిధ చమురు సంస్థల ఉన్నతాధికారులు, అధికారులు,ప్రతినిధులతో సమావేశమై వినియోగదారులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన మరింత మెరుగైన, సత్వర సేవలందించే అంశాలపై చర్చించారు.ఇందులో భాగంగా సోమవారం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్,భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్,నుమలిగర్హ్ రిఫైనరీ లిమిటెడ్,బల్మేర్ లవారీ కంపెనీ లిమిటెడ్ అధికారులు, ప్రతినిధులతో సమావేశమయ్యారు.చమురు సంస్థల పురోభివృద్ధికి చేపట్టవలసిన, వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు,వాటి పరిష్కారానికి తీసుకోవలసిన చర్యల గురించి సమావేశంలో చర్చ జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు అధికారులకు పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు.

## నాగులంచలో టిబి ముక్తభారత్ కార్యక్రమం



**చింతకాని, మహా:** మండల పరిధిలోని నాగులంచ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రధానమంత్రి టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షయ లక్షణాలు ఉన్నవారికి పరీక్షలు చేపట్టారు. వారం పైగా జ్వరం, ఎడతెరపిలేని దగ్గు, బరువు తగ్గడం, చెమటలు పట్టడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు గలవారికి ఆరోగ్య పరీక్షలు చేశారు. జిల్లా వైద్యాధికారి డా.కళావతి బాయి, క్షయ నివారణ అధికారి డా.సుబ్బారావు ఆదేశాల మేరకు, మండల వైద్యాధికారి డా.అల్తాఫ్ నేతృత్వంలో 98 క్షయ నిర్ధారణ కిట్లు, 12 ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.వేణుమాధవ్, సిహెచ్ఓ వీరేందర్, హెల్త్ సూపర్వైజర్లు జ్యోతిరత్న, కృష్ణారావు, ఇమామ్, సిస్టర్లు సుజాత, నర్సమ్మ, ఎస్‌టిఎల్ఎస్ మహేష్, ఐసిటిసి ఎల్టీ వెంకటేశ్వర్లు, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ అంబటి శాంతయ్య, ఆశావర్కర్లు సుజాత, చిన్న కవిత, పెద్ద కవిత, నాగేంద్ర, సరస్వతి పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే జారే



**దమ్మపేట, మహా:** దమ్మపేట సొసైటీ కార్యాలయంలో విశాల సహకార పరమితి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రైతు భరోసా పథకం కింద ఖాతాల్లో నేరుగా పెట్టుబడి సాయం జమ చేసినందుకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల నాయకత్వాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా అగ్రనాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.

## గిరిజన ప్రాంతాల్లో యువత అన్ని రంగాల్లో ముందుండాలి

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 23 (మహా):** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలోని గిరిజన ప్రాంతాలు మరియు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు,మైదాన ప్రాంతాల్లోని వలస గిరిజన యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది.ఇందులో భాగంగానే రవాణా శాఖ అధికారుల సహకారంతో గుండాల పోలీసుల ఆధ్వర్యంలో గుండాల మండలంలోని 100 మంది యువకులకు డ్రైవింగ్ లైసెన్సులను ఇప్పించారు. వారికి కొత్తగూడెం జిల్లా అడిషనల్ ఎస్పీ(ఆపరేషన్స్ ) జి.నరేందర్ చేతుల మీదుగా లైసెన్స్ కాపీలను అందజేసారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ(ఆపరేషన్స్ ) జి. నరేందర్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో,ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలిపారు. వారికి క్రీడా పోటీలు నిర్వహించడం, మెడికల్ క్యాంపు లు నిర్వహించడం,ఉద్యోగాలు సాధించేలా వారిని ప్రోత్సహించి కోచింగ్ ఇప్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడి



**సత్తుపల్లి, మహా:** వేంసూరు మండలం దిద్దుపూడి గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతోందన్న సమాచారంతో ఎస్సై కవిత మంగళవారం తెల్లవారు ఝామున తన సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మూడు లారీలను పట్టుకుని, డ్రైవింగ్ చేస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల అనుసంధాన దర్యాప్తులో ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి నుంచి ఖమ్మం జిల్లా సరిహద్దు గ్రామాలవైపు ఇసుక తరలింపు జరుగుతోందని తెలిసింది. ఈ రవాణాకు సంబంధించిన పూర్తి వ్యవస్థపై పోలీసులు పట్టు సాధించేందుకు దర్యాప్తు వేగవంతం చేశారు. “ఇసుక మాఫియాకు అండగా నిలిచేవారిపై కూడా నిఘా పెంచాం. ఎవరు అక్రమాలకు తోడ్పడుతున్నారో, వారిని కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిస్తాం” అని ఎస్సై కవిత హెచ్చరించారు. ఈ ప్రాంతాల్లో ఇలాంటి అక్రమ రవాణాను సహించబోమని స్పష్టం చేశారు.

## తల్లాడ మండల కేంద్రంలో పాస్ ఫోర్టు పోయినది

**తల్లాడ, జూన్, 23, (మహా):** తల్లాడ నుండి కుర్రవల్లి వెళుతుండగా పాస్ ఫోర్టు పరిసరాల ప్రాంతంలో పోయినది ఎవరికైనా దొరికినా దొరికితే సమాచార అందించాలని ఐలూరి రామకోటరెడ్డి. తండ్రి లక్ష్మీనారాయణ రెడ్డి. తెలిపారు. రామ్ కోటారెడ్డి తల్లాడ నుండి కుర్నవల్లి వస్తుండగా మార్గమధ్యలో ఎక్కడో పోయిన ది. ఐలూరి రామకోటరెడ్డి పాస్ పోర్ట్ నెంబర్ బి 34 72364 ,ఇష్యూ దినము, 24 జనవరి 2001, ఎవరికైనా దొరికితే వారికి తగిన పారితోషకం ఇవ్వటం జరుగుతుంది అని తెలిపారు. సంపాదిం చాల్సిన ఫోన్ నెంబర్ 9390244532. 8639417154, ఐలూరి రామకోట రెడ్డి, తండ్రి. లక్ష్మీనారాయణ రెడ్డి. కుర్నవల్లి గ్రామం. తల్లాడ మండలం. ఖమ్మం జిల్లా తెలంగాణ 507167 దొరికితేవారి యొక్క వివరాలకు పంపగలరని ప్రార్థిస్తున్నా.




# చివరి దశకు గ్రీన్ ఫీల్డ్

**ఖమ్మం, మహా:** రాష్ట్రాల మధ్య దూరం కాదు ఇక అభివృధి వాణిజ్యం పెరిగేది రోడ్డుల మీదే. అనుసంధానం బలపడే మార్గాలే దేశానికి ముస్ముందు దారులు చూపిస్తాయి. రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతూ... అభివృద్ధికి అక్షయ శిల్పంగా, పచ్చటి పొలాల గుండెలపై రేఖగా రూపుదిద్దుకుంటున్న గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే ఇప్పుడు చివరి అంకంలోకి అడుగుపెడుతోంది. వేల కోట్లు ఖర్చయినా... వందల కిలోమీటర్ల దూరం తగ్గించినా... ఇక్కడ విషయమే వేరే. ఇది మన ప్రయాణపు వేగం కాదు, అభివృద్ధి బలగం! ఇది కేంద్ర ప్రాజెక్ట్ కాదు, ఇది ప్రజల కోసం నిర్మించబడుతున్న కలల రహదారి. ఖమ్మం నుంచి తూర్పు గోదావరి జిల్లాలోని దేవరపల్లి వరకూ నిర్మితమవుతున్న ఈ మార్గం రాష్ట్ర అభివృద్ధికి శక్తివంతమైన శుభసూచకం రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాలుగు లైన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం తుది అంచుల్లోకి చేరింది. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం దాకా ఈ హైవే వేగంగా సాగనుండటంతో పాటు, ప్రయాణ దూరాన్ని, సమయాన్ని భారీగా తగ్గించనుంది. ఇప్పటికే ఈ హైవే పనులు 90 శాతానికి పైగా పూర్తయ్యాయని కేంద్ర రహదారుల మంత్రిత్వ శాఖ సమాచారం. గత ఏడాది సెప్టెంబరులోనే ఈ ప్రాజెక్టు పూర్తవ్వాల్సి ఉండగా, భారీ వర్షాలు, భూసేకరణలో వచ్చిన ఇబ్బందులు కొన్ని ప్రాంతాల్లో జాప్యం తలెత్తించాయి. అయినప్పటికీ ప్రస్తుతం వేగంగా పనులు సాగుతుండగా, వచ్చే ఆగస్టులో ఈ హైవే పూర్తిగా అందుబాటులోకి రానుందని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లాలంటే 676 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. దాదాపు 13 గంటల సమయం పడుతుంది. అయితే ఈ కొత్త గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేపై ప్రయాణిస్తే అదే దూరం కేవలం 8 గంటలలోనే పూర్తవుతుందని అధికారులు తెలిపారు. అంటే 5 గంటల సమయాన్ని ఆదా చేయడం కేవలం వ్యక్తిగత ప్రయాణ సౌకర్యం మాత్రమే కాదు %-% ఆర్థిక అభివృద్ధికి దారితీసే కీలక మలుపు కూడా. ఈ హైవే నిర్మాణం ఖమ్మం నుంచి తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి వరకు దాదాపు 162 కిలోమీటర్ల పొడవున సాగుతోంది. ఇది పూర్తిగా పచ్చని వ్యవసాయ పొలాల మధ్య గుండెలపై నేరుగా దూసుకెళ్తోంది. తక్కువ మలుపులతో, నేరుగా వెళ్లే విధంగా నిర్మించబడిన ఈ మార్గం ప్రయాణ దృక్పథంలో కూడా ఉత్తమమైనదిగా రూపొందించబడింది. ఈ మార్గం నిర్మాణానికి ఖమ్మం నుండి దేవరపల్లి వరకూ రూ. 4,609 కోట్లు ఖర్చవుతున్నట్లు ప్రాజెక్టు సంబంధిత అధికారులు తెలిపారు. ఇది కేవలం రోడ్డు నిర్మాణం కాదు – ఇది ప్రాంతీయ అనుసంధానం, ప్రజల అభివృద్ధికి వేసిన పునాది. హైవే వల్ల హైదరాబాద్–విశాఖ మధ్య దూరం దాదాపు 125 కిలోమీటర్లు తగ్గనుండగా, కొత్త ఆర్థిక అవకాశాలకు తెరలేపే మార్గం ఇది. ప్రయాణికులకు, రైతులకు, వ్యాపారవేత్తలకు ఈ మార్గం అనేక విధాలుగా ప్రయోజనం కలిగించనుంది. వ్యవసాయ ఉత్పత్తుల రవాణా వేగవంతమవుతుంది. ఉత్పత్తి కేంద్రాల నుండి దిగుమతి కేంద్రాల వరకు సరుకు బదిలీ ఖర్చు తగ్గుతుంది. ముఖ్యంగా ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, తూర్పు గోదావరి జిల్లాలకు ఇది అభివృద్ధి రేఖగా నిలవనుంది. ఈ మార్గం పూర్తయితే, తెలుగు రాష్ట్రాల మధ్య భౌగోళికదూరం మాత్రమే కాదు, అభివృద్ధి దూరాలు కూడా తగ్గుతాయన్నది వాస్తవం. ఇది మరింత శక్తివంతమైన పారిశ్రామిక వృద్ధికి, రవాణా విస్తరణకు కొత్త ఆరంభం. దీని ప్రభావం రాబోయే కాలంలో మరింత స్పష్టంగా తెలుస్తుంది.

# ఘనంగా ఒలంపిక్ డే రన్



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 23 (మహా):** కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుంచి పోస్ట్ ఆఫీస్ చౌరస్తా ప్రకాశం స్టేడియం వరకు క్రీడాకారులచే ఒలింపిక్‌డే ర్యాలీ కొత్తగూడెం జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరంధామరెడ్డి అద్వర్యంలో ఒలింపిక్ రన్ ను సోమవారం నిర్వహించారు. ఒలంపిక్ ప్రారంభోత్సవానికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒలింపిక్ జ్యోతిని వెలిగించి రన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాకారులు రాజకీయ నాయకులు పాల్గొని ఒలంపిక్ రన్ ను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు,సిపిఐ పార్టీ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా భద్రాద్రి జిల్లా క్రీడా సంఘాలు,కోచ్ లు, క్రీడాకారులు యువతీ యువకులు విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని ఒలింపిక్ రన్ ని విజయవంతం చేసారు.

# సీజనల్ వ్యాధుల పగడ్బందిగా ఉండాలి



**ఖమ్మం,మహా:** సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నాడు, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సీజనల్ వ్యాధుల నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు అధికంగా గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో వచ్చే అవకాశం ఉందని, వీటి నియంత్రణకు ప్రణాళిక ప్రకారం పని చేయాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు అధికంగా అవగాహన లేకుండా ఉండడం వలన, సరైన పారిశుధ్యం లేని ప్రాంతాలలో అధికంగా వస్తుంటాయని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ మన పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధులను పూర్తి స్థాయిలో నియంత్రించగలమని అన్నారు. చికిత్స కంటే, నివారణ ఎంతో మేలని కలెక్టర్ అన్నారు.

# అస్తవ్యస్తంగా అంగన్వాడీ కేంద్రాలు



**కూసుమంచి, జూన్ 23, మహా:** కూసుమంచి మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాలు నిర్వహణ పై సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో రవి కుమార్ కి వినతి పత్రం అందచేయటం జరిగినది. కూసుమంచి మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ చిన్న పిల్లల, బాలింత మహిళల, గర్భిణీ స్త్రీలు పట్ల శాపం గా మారింది. యే ఏరియాకు అనుగుణంగా ఆ ఏరియాలో ఉంచవలసిన అంగన్వాడీ కేంద్రాలు అన్ని ఒక దగ్గరకు చేర్చి గత పాలకులు నిర్లక్ష్యం కారణంగా చిన్న పిల్లలకు బాలింతలకు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు శాపంగా మారిందని ఆరోపించారు. ఏకంగా ఒకే గదిలో రెండు అంగన్వాడీ కేంద్రాలు నడుస్తున్నాయి అని, ఇదీ ఐసీడీఎస్ నిర్లక్ష్య ధోరణిని తెలియచేస్తుంది అని అన్నారు. అలాగే మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీ లో నూతన అంగన్వాడీ కేంద్రము మంజూరు చేయాలని పేర్కొన్నారు. యే ఏరియా కు అనుగుణంగా ఆ ఏరియాలో ఉంచవలసిన అంగన్వాడీ కేంద్రాలు అన్ని ఒకే చోట ఉండటం విస్మయం కలిగిస్తోంది. కూసుమంచి మండల కేంద్రంలో ఉన్న నాలుగు అంగన్వాడీ కేంద్రాలు లో మూడు కేంద్రాలు ఒకే చోట ఉన్నాయి. అంతేగాక గందరగోళంగా రెండు కేంద్రాలు ఒకే గదిలో నిర్వహిస్తున్నారు అంటే అధికారులు భాధ్యత రాహిత్యం, ప్రభుత్వ పరిపాలన ఎంత సమర్ధవంతంగా పనిచేస్తుంది అని తెలియచేస్తుంది. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న, ఎటువంటి మార్పు లేదు.ఇదేనా ఇందిరమ్మ రాజ్యం, ఇదేనా ప్రజా పరిపాలన దూరంగా ఉండటం వల్లన ఎండకు, వానకు ప్రతి రోజూ పిల్లలను పంపించటం ఇష్టం లేక విద్యార్థుల సంఖ్య నామ మాత్రంగా ఉన్నది. గత విద్యా సంవత్సరం లోనే ప్రైమరీ స్కూల్, అంగన్వాడీ ల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది అని చెప్పిన ప్రభుత్వ వైఖరీ లో మార్పు లేకపోవడం విచారకరమన్నారు. వినతి పత్రం అందచేసిన వారిలో పార్టీ నాయకులు మంద చంద్రశేఖర్ గౌడ్, పిట్టల వేణు, అడేపు మధు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మున్సిపాలిటీలో పాలన పతనం!



**ఇల్లందు , మహా:** ఇల్లందు మున్సిపాలిటీ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే శ్రీమతి బానోత్ హరిప్రియ నాయక్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు. బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకుడు దిండిగాల రాజేందర్, జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు మేరకు పెద్ద ఎత్తున ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ “పెద్ద వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, నేడు కేవలం ఫోటో సెషన్లకే పరిమితమైందని, ప్రజల సమస్యలపై పట్టించుకునే పరిస్థితి లేదని” ఆరోపణలు చేశారు హరిప్రియ నాయక్. “బీఆర్ఎస్ హయాంలో శంకుస్థాపనలు చేసిన పనులకే మళ్ళీ మళ్ళీ కాజువల్ గా పున: ప్రారంభాలు చేసి ప్రజలను మోసం చేస్తున్నారని” విమర్శలు గుప్పించారు. గతంలో 20 కోట్ల రూపాయల డీఎంఎఫ్టీ నిధులతో ఇల్లందు పట్టణాన్ని సుందరీకరణ చేశామన్నారు. కానీ నేడు ఆ పథకాలు మరుగున పడినట్టు కనిపిస్తున్నాయని, విద్యుత్ స్తంభాలకు దీపాలు అమర్చకుండా పట్టణాన్ని అంధకారంలో నిలుపుతున్నారని మండిపడ్డారు. అలాగే, మిషన్ భగీరథ ద్వారా ఇచ్చే మంచినీటి సరఫరా కూడా సరైన రీతిలో జరగడం లేదని, ప్రజలు చెరువు నీళ్లకే ఆధారపడాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిలివేరి సత్యనారాయణ, జెకె శ్రీను, ఎస్.రంగనాథ్, పరుచూరి వెంకటేశ్వర్ రావు, అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, కాసాని హరి ప్రసాద్, బరావత్ లాల్ సింగ్, నారపాక వసంతరావు, కటకం పద్మావతి, తోట లలిత, సామల మాధవి, కడగంచి వీరస్వామి, నెమలి ధనలక్ష్మి, కోకు సరిత, కడగళ్ల నారాయణమ్మ, మదర్ బి, పింకీ లోదు, సునీల్, శ్రీకాంత్, చాంద్ పాషా, నెమలి నిఖిల్, సర్దార్, మసూద్ రబ్, శివ, లలిత్ పాసి, కిషన్ పాసి, బజారు సత్యనారాయణ, తుంగపల్లి మహేష్, గౌస్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్టాన్ని అములు చేయాలి

**ఖమ్మం సిటీ, మహా:** కార్పోరేట్,ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టి, అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విద్యాసంస్థల లో మౌలిక వసతులు కల్పించాలని పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యూ ఖమ్మంజిల్లాప్రధాన. కార్యదర్శి వంగూరి. వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థపై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారని దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్లు సైతం స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు, సౌకర్యాలను పర్యవేక్షించి ప్రభుత్వానిబంధనలు పాటించని వారిపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పిడి ఎస్ యూ ఖమ్మం జిల్లా నాయకులు యశ్వంత్,ప్రసాద్,అశోక్,వేణు,గోపి,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి కోసం పెద్దమ్మ సంతకం ఫోర్జరీ



**కూసుమంచి, జూన్ 23, మహా:** ఫోర్జరీ సంతకంతో 3.11 ఎకరాల భూమిని కాజేయాలని చూశాడు ఓ వ్యక్తి.. స్వంత పెద్దమ్మ సంతకం ఫోర్జరీ చేసి దస్తావేజులు తయారు చేసిన ఆ వ్యక్తిపై బాధితులు కూసుమంచి పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ చేసిన కూసుమంచి ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామానికి చెందిన మిడకంటి దమయంతికి 50 సంవత్సరాల క్రితం ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన మిడకండి అబ్బిరెడ్డితో వివాహమైంది. వివాహ సమయంలో దమయంతికి తన తల్లిదండ్రులు పసుపు కుంకుమ కింద కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామంలో సర్వే నెంబర్ . 718/ ఆ1 ,946,950/ఆ, 950/ఈ లలో 3.11 ఎకరాల భూమిని ఇచ్చారు. దమయంతి దంపతులకు పిల్లలు లేకపోవడంతో ఆమె మరిది మిడకంటి ప్రతాపరెడ్డి రెండవ కుమారుడైన గొల్లగూడెం గ్రామానికి చెందిన మిడకంటి రాజశేఖర్ రెడ్డి అట్టి భూమిని కాజేయాలని దుర్బుద్ధితో అట్టి భూమిని 2022లోనే కొనుగోలు చేసినట్లు నకిలీ దస్తావేజులు తయారు చేయించాడు. ఆ దస్తావేజులతో పాస్ పుస్తకాలు చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. దీంతో సమాచారం తెలుసుకున్న బాధితురాలు ఆ దస్తావేజులలో చూపబడిన సంతకాలను చూసి షాక్ అయ్యింది. ఆ లావాదేవీలకు నాకు ఎటువంటి సంబంధం లేదని, నా సంతకాన్ని ఫోర్జరీ చేసి నా భూమిని కాజేయాలని కుట్రతో మిడకంటి రాజశేఖర్ రెడ్డి కుట్రపూరితంగా నకిలీ దస్తావేజు తయారు చేయించాడని దమయంతి కూసుమంచి పోలీసులకు రాజశేఖర్ రెడ్డి పై ఫిర్యాదు చేసింది. ఇట్టి ఫిర్యాదుతో విచారణ చేసిన కూసుమంచి ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తన భూమిని కాజేసేందుకు ప్రయత్నం చేసినా రాజశేఖరరెడ్డి పై కఠిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని అధికారులను కోరుతున్నారు.

# క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే వెంకట్రావు

**భద్రాచలం, మహా:** ఆగస్టు 2 నుండి 7 వరకు కేరళలో జరిగే జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు అభినందించారు.క్రీడాకారు లు అందరూ బంగారు పతకాలు సాధించాలని కోరుకుంటూ, ప్రత్యేకంగా గుండెకు బైపాస్ సర్జరీ చేయించుకుని పోటీలలో పాల్గొనబోతున్న డీవీ శంకర్రావు గారిని జాతీయ స్థాయిలో బంగారు పతకం తేవాలని ప్రోత్సాహించారు. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మహంతి వెంకటకృష్ణాజి మాస్టర్–2 కేటగిరీలోని 74 కేజీల విభాగంలో, డివి శంకర్రావు గారు మాస్టర్ 4 కేటగిరిలోని 83 కేజీల విభాగంలో, పాల్వంచకు చెందిన కిలారి భవాని శంకర్ మాస్టర్ 2 కేటగిరిలోని 93 కేజీల విభాగంలో , మేదరమెట్ల రంగారావు మాస్టర్ 2 కేటగిరిలోని 105 కేజీల విభాగంలో ఎంపికైనట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులు గతంలో జిల్లా స్థాయి , రాష్ట్రస్థాయిలో బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి ( సిటీ స్టైల్ జిమ్ కోచ్ ) జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, జిల్లా జాయింట్ సెక్రెటరీ గుగులోత్ శోభన్ నాయక్, భద్రాచలం పంచాయతీ ఈవో శ్రీనివాస్, ఎండి నవాబ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఎస్పిసి 2025 పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం,మహా:** ఖమ్మం జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ 2025 పోస్టర్‌ను అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ కలెక్టరేట్ లో సోమవారం ఆవిష్కరించారు. నేషనల్ గ్రీన్ కోర్ ఈ పోస్టర్ రూపొందించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ మార్పుల పర్యవసానాల నుండి రక్షణకు విద్యార్థులలో పర్యావరణ నైపుణ్యాలు, జీవనశైలిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, మొక్కలు నాటటం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరుచేసే అలవాట్లను విద్యార్థులలో అలవరచాలని అన్నారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు ఈ పోటీలో పాల్గొన వలసిందిగా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి: పోలీస్ కమిషనర్



**ఖమ్మం, మహా.:** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కారించుకొని నగరంలోని రిక్కబజార్ విద్యార్థులకు నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ముఖ్యతిధిగా పాల్గొని స్కూల్ అవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సరదా కోసం మొదలైన అలవాటు.. మత్తులోకి నెడుతోందని, గతంలో సిగరెట్, మద్యంతో సరిపెట్టుకునే యువత.. ఇప్పుడు నిషా కోసం గంజాయి, మాదకద్రవ్యాల బారినపడి మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత మాధకద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల బానిసలై విముక్తిపొందిన వారితో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను గురించి తెలియజేసినట్లైతే , యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించవచ్చన్నారు. యువత మాదకద్రవ్యాల వైపు మళ్లించకుండా ప్రకృతి వైపు మళ్ళిస్తే నాటిన ప్రతి మొక్క మన భవిష్యత్తుకు బాటాలు వెస్తాయని గుర్తుచేశారు. ఎవరైనా చెడు వ్యసనాలకి మారినట్లయితే తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908, డయల్ 100 కానీ మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో, ఖమ్మం ఏసిపి రమణమూర్తి, టూ టౌన్ సి ఐ బాలకృష్ణ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విశాంత మండల విద్యాశాఖ అధికారి శైలజ లక్ష్మీ గారు పాఠశాల ఉపాధ్యాయులు కట్టా శేఖర్ రావు సుజాత ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు తీర్చాలి

**కామేపల్లి జూన్ 23 మహా:** మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య కు కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ పలు సమస్యలను ఎమ్మెల్యే కు వివరించడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్లు రావలసినవారు అనేకమంది ఉన్నారని, ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు విషయంలో ఇందిరమ్మ కమిటీలు పారదర్శకంగా ఉండాలని, ఎలాంటి అవకతవకలు లేకుండా పేదలందరికీ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. మండల వ్యాప్తంగా గత పది సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. వెంటనే కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని తెలిపారు. మండలంలో రైతాంగ సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. రైతు భరోసా పథకం ద్వారా వర్షాకాల సీజన్లో ప్రభుత్వం వేసిన పంట పెట్టుబడి సహాయాన్ని బ్యాంకుల వాళ్ళు అప్పుల కింద జమ చేసుకుని రైతులకు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రైతు సహాయ నిధిని రైతులకు అందజేసే విధంగా చొరవ చూపాలన్నారు. రైతు భరోసా పథకం ద్వారా గత సీజన్లో 4 ఎకరాల లోపు వారికి మాత్రమే డబ్బులు అందజేశారు అన్నారు. మిగిలిన రైతాంగానికి వెంటనే అవి కూడా వారి ఖాతాలలో జమ చేయాలని అన్నారు. రైతాంగం వ్యవసాయ భూములకు రోడ్డు సౌకర్యాలు కల్పించాలని కోరారు. పంచాయతీరాజ్ శాఖ రోడ్లకు ఇరువైపులా కంప, ముళ్ళపొదలు పెరిగి ప్రయాణాలకు ఇబ్బందికరంగా మారాయనివెంటనే వాటిని తొలగించాలన్నారు. ముచ్చర్ల నుండి ఏన్కూరు వెళ్ళు ఆర్ అండ్ బి రహదారి మరమత్తు చేపట్టాలన్నారుకోరారు నిమ్మ వాగు సమీపంలో పూర్తిగా రోడ్డు ధ్వంసం అయిందని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని వివరించారు. మండలంలో అనేక గ్రామాలలో డ్రైనేజీలు లేవని ముఖ్యంగా ముచ్చర్ల గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు, ఇండ్లలో వాడుకున్న నీరు రోడ్లపై ప్రవహిస్తుందన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున పారిశుధ్యం లోపించి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. వెంటనే నివారణ చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో పారిశుధ్యం లోపించి ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయి ఉందన్నారు. వెంటనే నివారణ చర్యలకు పూలుకోవాలన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా కామేపల్లి మండల వ్యాప్తంగా సాగునీరు, తాగునీరు అందించాలన్నారు. అనేక రకాల ప్రజా సమస్యలు మండలంలో పేరుకుపోయి ఉన్నాయని, వాటిపైన దృష్టి పెట్టి పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులను, సంబంధిత శాఖలను అప్రమత్తం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ మండల నాయకులు కోలా అప్పారావు, ఆంగోతు లాలు, గుగులోతు భీమ్ సింగ్, సోమనబోయిన ఉపేందర్, కోలా దర్గయ్య, చిన్న, సక్కి తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో మొక్కలు నాటిన బిజేపి నాయకులు

**కూసుమంచి, జూన్ 23, మహా:** ఎక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ నహీ చలేగా నహీ చలేగా అని నినదించిన జన్ సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో 184 వ బూత్ లో గుండా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మండల కేంద్రంలో శివాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బిజేపి నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత జమ్మూ కాశ్మీర్ కు ప్రత్యేకంగా ఒక చట్టాన్ని రూపొందించి ఒక్క దేశంలోనే రెండు విధానాలు ఇద్దరు ప్రధానులు అన్న చందంగా కాశ్మీర్ కు ప్రత్యేక చట్టాన్ని రూపొందించడాన్ని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వ్యతిరేకించి కాశ్మీర్ లో నిరాహారదీక్ష



చేపట్టడంతో ఆయనను నిర్బంధించి జైలులో పెట్టారని అనంతరం ఆయన అనుమానాస్పద స్థితిలో మరణించటం జరిగింది. శ్యామ్ ముఖర్జీ ఆశయాలను సాధించేందుకు ప్రతిఒక్కరూ సైనికుల్లా కృషి చేయాలని పార్టీ నాయకులు బెల్లం మురళీ, వద్దేంపూడి నరేష్ తెలిపారు. అనంతరం శ్యామ్ ప్రసాద్ జ్ఞాపకార్థం స్థానిక శివాలయంలో మొక్కలను నాటారు..ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి సోమనపల్లి వెంకన్న, మంద చంద్రశేఖర్ గౌడ్, బద్దం వెంకటరెడ్డి, అదేపు మధు, సత్యనారాయణ, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భూక్యా వీరభద్రంని పరామర్శించిన తమ్మినేని



**వైరా, మహా:** రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ని వైరాలో తన నివాసంలో పరామర్శించిన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన అడిగి తెలుసుకున్నారు, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, పట్టణ నాయకుడు కొంగర సుధాకర్ ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వమే..పేదల ప్రభుత్వం



**కూసుమంచి, జూన్ 23, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల ప్రభుత్వం.. పేద ప్రజల సంక్షేమ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేసింది.. అనేక పథకాలు ప్రజల మనసులను గెలిచి, స్థిరస్థాయిగా నిలబడిందని కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, జీళ్ళచెరువు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య అన్నారు. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షుడు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా సోమవారం నాయకులు కుటుంబ సభ్యులతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, లబ్ధిదారులందరూ నిర్మాణం చేసుకోవాలని కోరారు. ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని, రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని హామీ ఇచ్చారు.

## సంత నిర్వహణకు అనుమతులిప్పించండి



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 23 (మహా):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన దుర్గాల వెంకటేశ్వర్లు లక్ష్మీపురం గ్రామంలో చిన్న తరహా పరిశ్రమలో సుమారు 1000 మంది కార్మికులు నివసిస్తున్నారని, వారి అవసరాలు తీర్చడం కోసం లక్ష్మీపురం గ్రామంలో సంత నిర్వహణకు పంచాయతీ వారు అనుమతి ఇచ్చారని, బూర్గంపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు పోలీసు శాఖ పర్యవేక్షణ కొరకు దరఖాస్తు చేసినా ,సదరు పోలీసు శాఖ అధికారులు స్థల పరిశీలన చేయడం లేదని అనేకసార్లు లక్ష్మీపురం సంత అనుమతి కోసం పోలీసు శాఖ వారిని సంప్రదించటం జరిగిందని సమస్యను పరిష్కరించి పోలీసు వారు స్థలం పరిశీలన జరిపి సంత పెట్టుకొనుటకు అనుమతించే విధంగా చర్యలు చేపట్టగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఓ ఎస్ డి కి ఎండార్స్ చేశారు.

## అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన వారోత్సవాలు

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 23 (మహా):** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేకంగా వారోత్సవాలు భాగంగా ఈనెల20 నుండి 26 వరకు మిషన్ పరివర్తన , నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ వేణుగోపాల్ మరియు లోకల్ బాడీస్ విద్యాచందన ముఖ్య అతిథులుగా హాజరై ఈ కార్యక్రమం గురించి తెలిపారు . ఐడిఓసి కార్యాలయం నందు జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనిన అధ్యక్ష తన జిల్లా అధికారులు మరియు లైన్ డిపార్ట్మెంట్స్ పాల్గొనడం జరిగింది . మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు మాదకద్రవ్యాలు ఆరోగ్యాన్ని పాడు చేయవు అవి మీ సామర్థ్యాన్ని నశింపజేస్తాయి .మాదకద్రవ్యాల పై విద్యార్థు లకు మరి యు యువకులకు జిల్లా నందు అవగాహన కార్యక్రమాలు చేపట్టి పాఠశాలల్లో , కళాశాలలో మాదకద్రవ్యాలపై వాటి వినియోగం ప్రభావం దుష్ఫలితాలు విరివిగా ప్రచారం చేయాలని యువత మాదకద్రవ్యాలకు లోను కాకుండా చూసే బాధ్యత ప్రతి వారిపై ఉన్నదని తెలిపారు
.

## ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని మహిళలు రాస్తారోకో



**తిరుమలాయపాలెం, మహా:** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం ఖమ్మం వరంగల్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం అర్హులైన పేదలకు ఇళ్లు రాకుండా అనర్హులకు రావడానికి నిరసిస్తూ పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు ఎంపీడీవో కార్యాలయం ఎదుట సిపిఎం టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం. ఎంపీడీవో సిలార్ సాహెబ్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను బిఆర్ఎస్ మండల నాయకులు చామకూర రాజు మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీల పేరుమీద అర్హులైన పేదలకు ఇళ్లు ఇవ్వకుండా అనర్హులకు ఇళ్లు ఇవ్వటం అన్యాయమని , ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు ,ఇందిరమ్మ కమిటీల పేరుమీద తన అనుకున్నవారికి ఇండ్లు మంజూరు చేస్తున్నారని ఇప్పటికైనా వాస్తవిక లబ్ధిదారులను గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, బిఆర్ ఎస్ నాయకులు పద్మనాభుల సుధాకర్ రావు, చల్ల వెంకటేశ్వర్లు, రామనబోయిన రవి, కాంపాటి బాబురావు, పప్పుల ఉపేందర్, పిట్టల పాపారావు , నాయకులు పరికపల్లి చంద్రశేఖర్, దొండేటి నిర్మలరావు, వేగనాటి వెంకట్రావు, కొమ్ము నాగేశ్వరావు, నాగాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరుకొండ చంద్రికకు మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్ష బాధ్యత



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఊరుకొండ చంద్రిక ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు చేతులమీదగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా చంద్రిక మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రఘురాం రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు.

## రహదారి మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలి



**బోనకల్, మహా:** బోనకల్ వైరా–మధిర ప్రధాన రహదారికి తక్షణమే చేపట్టాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని రైతువేదికలో ప్రజావాణి ప్రత్యేక అధికారులను సోమవారం కలిసి పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. వైరా మధిర ప్రధాన రహదారిపై బోనకల్ క్రాస్ రోడ్డు, రాపల్లి స్టేజ్, బ్రాహ్మణపల్లి, కలకోటల వద్ద రోడ్డు ఆధ్వాన్నంగా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రోడ్డుపై పెద్ద గుంటలు పడడంతో అత్యవసర సమయాల్లో అంబులెన్స్ లో రోగులను మధిర, ఖమ్మం ప్రాంతాలకు చేర్చడానికి ప్రయాసలు పడాల్సివస్తుందన్నారు. రోడ్డు దెబ్బతిని గుంటలు పడ్డ ప్రదేశాలల్లో వర్షపు నీరు చేరి ప్రమాదంగా మారాయని అన్నారు. ఇప్పటికైనా ఉపముఖ్యమంత్రి భట్టీవిక్రమార్క మల్లు దృష్టి సారించి రోడ్లు మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమితి సభ్యులు కొంగర భాస్కరరావు, గుంపుల జయరాజు, జి కృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్లకుభూమి పూజలు

**నెలకొండపల్లి, జూన్ 23 మహా:** తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ ప్రతి ష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పేదలకు సొంతింటి కల నెరవేరాలని ఉద్దేశంతో ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇల్లు నేలకొండపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు మంజూరు చేయడం జరిగింది అందులో భాగంగా మొదటి విడతలో 27 ఇందిరమ్మ గృహాలు మంజూరు కాగా ఇందిరమ్మ ఇల్లు మంజూరైన తేజావత్ గిరిబాబు లబ్ధిదారులు ఇల్లు ముగ్గు పోసి భూమి పూజ చేశారు.



## చిలకబత్తిని వీరబాబుకు కవి సామ్రాట్ అవార్డు

**నేలకొండపల్లి, జూన్ 23 మహా :** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని అనాసాగారం గ్రామానికి చెందిన కవి చిలకబత్తిని వీరబాబు కు కవి సామ్రాట్ అవార్డు ను అందించారు. సోమవారం హైద్రాబాద్లో విశ్వ ఆర్ట్స్, మన కళాక్షేత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనం లో తన కవిత ప్రతిభ గుర్తించి కవి సామ్రాట్ ను అందించారు. అసోసియేషన్ వారు ఘనంగా సన్మానించారు. గతంలో కవి శిరోమణి, గురు బ్రహ్మ విశిష్ట పురష్కారంను అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో కవి వీరబాబు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... మారుమూల లో పుట్టిన తనకు కవిగా గుర్తింపు తీసుకొచ్చేందుకు సహాకరిస్తున్న గ్రామస్తులు, పెద్దలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఇతి వృత్తంగా తీసుకుని కమి సమ్మేళనం నిర్వహించాలని ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. వీరబాబు ను వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు జెర్రిపోతుల సత్యనారాయణ, తెల్లగొర్ల లింగస్వామి, కాసాని నాగేశ్వరరావు, బచ్చలకూరి నాగరాజు సన్మానించారు.

## పొంగులేటి ఆర్థిక సాయం

**నెలకొండపల్లి, జూన్ 23 మహా:** ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం ను స్థానిక నాయకులు అందించారు. మండలం లోని పలు గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు రూ.10 వేల చొప్పున పలు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడారు.. మృతుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు మంత్రి శ్రీనివాసరెడ్డి భరోసా కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య సీత నాయక్, గోబ్రియా నాయక్, వెంకటేశ్వర్లు, తేజావత్ కోటేశ్వరరావు, నాగేశ్వరావు, భూక్య కృష్ణ, బాల్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్‌కి నివాళులు



**చింతకాని, జూన్ 23(మహా):** చింతకాని మండలంలో బిజెపి మండల అధ్యక్షుడు కొండా గోపి ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన్ దివస్ సందర్భంగా ఆ మహనీయుడికి పూలమాలలు వేసి గెలిపించడం జరిగింది. ఫోన్ మాట్లాడుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ భారతదేశనీకి చెందిన ఒక ప్రముఖ రాజకీయ న్యాయవాది మరియు విద్యావేత్త అతను భారతీయ జనసంగ్ వ్యవస్థాపకుడు మరియు స్వతంత్ర అనంతరం మంత్రివర్గంలో పరిశ్రమల మరియు సరఫరా మంత్రిగా పనిచేశారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక హోదాని వ్యతిరేకించారు. ఒకే దేశం ఒకే పతాకం ఒకే రాజ్యాంగం నినాదాన్ని ఇచ్చారు. కలకత్తా విశ్వవిద్యాలయం యొక్క వైస్ ఛాన్సర్ గా పని చేశారు. 1953లో జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో అరెస్ట్ అయిన తర్వాత ఆకస్మికంగా మరణించారుని వారు దేశానికి ఎనలేని సేవలు అందించారని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు ఇమ్మడి సత్యనారాయణ ,గోదా మంగయ్య, జిల్లా నాయకులు కొరిపెల్లి శ్రీను గారు,షేక్ సిద్దుమియా, ఉపాధ్యక్షులు బక్క సత్యమూర్తి, బూత్ అధ్యక్షులు హరికృష్ణ,పులి ప్రవీణ్, పరిచగాని ఎల్లయ్య,బక్క శ్రీను, గోపాలరావు పాల్గొన్నారు.

## సమాజ సమగ్ర అభివృద్ధి లక్ష్యం ఇందిరమ్మ రాజ్యం ధ్యేయం

**కామేపల్లి జూన్ 23 మహా:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావనంతరం సుదీర్ఘంగా 11 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో సమాజ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి ముందుకు సాగుతుందని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు,సోమవారం మండలం కేంద్రంలోని రైతు వేదికలో ఇందిరమ్మ గృహాల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం గడిచిన బిఆర్ఎస్ పాలనలో సంక్షేమం అంటే తెలవని చీకటి రోజులకు నెట్టివేయబడ్డదని తెలిపారు. నేడు రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలుపరుస్తూ ప్రజల లబ్ధి అభివృద్ధి సాగుతున్నారని తెలిపారు, రైతులకు రైతు భరోసా ఏర్పాటుచేసి అన్నదాతలను ఆదుకున్నారని కోరారు. మహిళలకు ఉచిత ప్రయాణం ఆర్టీసీ ద్వారా కల్పించి లబ్ధి చేకూర్చారాని గుర్తు చేశారు, నిత్యం ప్రతిరోజు సంక్షేమ లక్ష్యంగా సాగుతున్న ప్రభుత్వంలో రాబోవు స్థానిక ఎన్నికల్లో విజయానికి పునాదులు వేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల అధికార యంత్రాంగం మండల మాజీ ఎంపీటీసీలు. జడ్పిటిసి సర్పంచులు మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు